# GOVERNMENT DEGREE COLLEGE

## MANCHERIAL – 504208

(Affiliated to Kakatiya University, Warangal)

Website: http://gdcts.cgg.gov.in/mancherial.edu ,e-mail: gdcmancherial.jkc@gmail.com


Date: 22.09.2022

మందమర్రిలో బొడ్డెమ్మ ఆడుతున్న యువతులు, మహిళలు

# డిగ్రీ కాలేజీలు అద్భుతం

..2లో

## దోస్త్ ప్రక్రియ దేశంలోని మరే రాష్ట్రంలో లేదు

- మంచిర్యాల డిగ్రీ కళాశాల సందర్శనలో న్యాక్ బృందం
- కోర్సుల నిర్వహణ బాగుందని మెచ్చుకోలు
- ఆన్‌లైన్ బోధనపై హర్షం
- కళాశాల అభివృద్ధికి పూర్వవిద్యార్థుల కృషి అభినందనీయమంటూ ప్రశంస
- ఎడ్యుకేషన్ హబ్‌గా మంచిర్యాల : ఎమ్మెల్యే దివాకర్‌రావు

**ప్రభుత్వ డిగ్రీ** కళాశాలల్లో తెలంగాణ సర్కారు సకల సౌకర్యాలు కల్పించి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నదని న్యాక్ బృందం పేర్కొన్నది. రెండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాలను సందర్శించి, మౌలిక సదుపాయాలు, సాధించిన ప్రగతి, ఫలితాలు తదితర అంశాలను పరిశీలించింది. దోస్త్ (డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ), ఈ ఆఫీస్(పేపర్ లెస్ ఆఫీస్) దేశంలోని మరే రాష్ట్రంలో లేదని, ఇక్కడ కోర్సుల నిర్వహణ బాగుందని, కాలేజీ అభివృద్ధికి పూర్వ విద్యార్థులు చేస్తున్న కృషి అభినందనీయమని ప్రశంసించింది. మంచి గ్రేడ్ తీసుకురావడానికి తమవంతు సహకారం ఉంటుందని హామీనిచ్చింది.

*- మంచిర్యాల, సెప్టెంబర్ 21(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



కళాశాలను పరిశీలిస్తున్న న్యాక్ బృందం సభ్యులు

# తెలంగాణ డిగ్రీ కాలేజీలు అద్భుతం

- దోస్త్ ప్రక్రియ దేశంలో మరే రాష్ట్రంలో లేదు
- మంచిర్యాల డిగ్రీ కళాశాల సందర్శనలో న్యాక్ బృందం
- ఎడ్యుకేషన్ హబ్‌గా మంచిర్యాల : ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాల, సెప్టెంబర్ 21 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అద్భుతమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నదని న్యాక్ బృందం ప్రశంసించింది. దోస్త్ (డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ), ఈ ఆఫీస్(పేపర్ లెస్ ఆఫీస్) దేశంలో మరే రాష్ట్రంలోనూ అమలు చేయడం లేదని స్పష్టం చేసింది. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో న్యాక్ బృందం పర్యటించింది. రెండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పన, చేపట్టిన అభివృద్ధి పనులు, తరగతుల నిర్వహణ, సాధించిన ఫలితాలు తదితర అంశాలను పరిశీలించింది. ఈ సందర్భంగా కళాశాల విద్యలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన ఐదేళ్లలో చేపట్టిన కార్యక్రమాలపై కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేందర్‌సింగ్, ప్రిన్సిపాల్ డాక్టర్ పీ చక్రపాణి ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. దోస్త్ వెబ్‌సైట్, ఈ ఆఫీస్, కేమ్స్ (కాలేజ్ అడ్మినిస్ట్రేషన్ అండ్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్), ప్రతి డిగ్రీ కళాశాలలో తెలంగాణ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్ (టాస్క్) ఏర్పాటు, క్యాంపస్ ఇంటర్వ్యూలు, 56 సబ్జెక్టుల కాంబినేషన్‌లో డిగ్రీ కోర్సుల నిర్వహణ బాగుందని బృందం ప్రశంసించింది. పిల్లలకు నచ్చిన సబ్జెక్టు ఎంచుకునే అవకాశం కల్పించడంతో పాటు ఆన్‌లైన్ బోధనపై హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో రెండున్నర లక్షల అడ్మిషన్లు రావడం మామూలు విషయం కాదన్నారు. అనంతరం కళాశాలలో అన్ని డిపార్ట్‌మెంట్లు, లైబ్రరీ, ల్యాబ్‌లు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ కేంద్రాలను పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు.

### గ్రామీణ వాతావరణంలో నాణ్యమైన విద్య..

గ్రామీణ వాతావరణంలో డిగ్రీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నారని న్యాక్ చైర్మన్ డాక్టర్ అశోక్ బోయిటే అన్నారు. ఇక్కడ విద్యార్థులకు, కళాశాలకు మధ్య ఒక అనుబంధం ఏర్పడిందని పేర్కొన్నారు. కళాశాల అభివృద్ధికి పూర్వవిద్యార్థులు చేస్తున్న కృషిని అభినందించారు. బోధనా సిబ్బంది సంఖ్యను కొంత పెంచుకోవాలని సూచించారు. వెనుకబడిన ఆదివాసీ ప్రాంతం అని చాలా మంది తనతో చెప్పారని, కానీ మన దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా ఒక ఆదివాసీ అని గుర్తించాలన్నారు. నేర్చుకోవాలన్న తపన ఉంటే గ్రామీణ ప్రాంతంలో ఉన్నా అద్భుతాలు చేయవచ్చన్నారు. కళాశాలలకు మంచి గ్రేడ్ తీసుకురావడానికి తమవంతు సహకారం కచ్చితంగా ఉంటుందని హామీ ఇచ్చారు. మెంబర్ కో ఆర్డినేటర్లు డాక్టర్ రిచా చోప్రా, డాక్టర్ మీనాక్షి సుందర్‌రాజన్ మాట్లాడుతూ.. మంచి గ్రేడ్ రావడం అనేది తమ చేతుల్లో 30 శాతం మాత్రమే ఉందన్నారు. కళాశాల తమకు పంపిన ఎస్ఎస్ఆర్ రిపోర్టులోని విషయాలు సరిగా ఉన్నాయా.. లేదా..? అని చూసి నివేదించడమే తమ పని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం కంటే గొప్ప గ్రేడ్ మరొకటి ఉండదని పేర్కొన్నారు. జీవితంలో ఎలాంటి కష్టాలు వచ్చినా ఎదుర్కొనేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకొని జీవితంలో స్థిరపడే విజ్ఞానాన్ని కాలేజీలోనే అందించాలని సూచించారు. కాలేజీ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కేవీ ప్రతాప్, జీవీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గురువారంతో న్యాక్ బృందం పర్యటన ముగుస్తుందని ప్రిన్సిపాల్ డాక్టర్ పీ చక్రపాణి తెలిపారు.

### ఎడ్యుకేషన్ హబ్‌గా మంచిర్యాల : ఎమ్మెల్యే దివాకర్‌రావు

ఉమ్మడి ఆదిలాబాద్‌లో మంచిర్యాల జిల్లా ఎడ్యుకేషన్ హబ్‌గా ఎదుగుతుందని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. కళాశాలలో న్యాక్ బృందంతో జరిగిన పూర్వ విద్యార్థుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పెద్దపల్లి, రామగుండం, ఆసిఫాబాద్ జిల్లాల నుంచి వచ్చి ఎందరో విద్యార్థులు ఈ కళాశాలలో చదువుకుంటున్నారన్నారు. న్యాక్ బృందం సూచనల మేరకు మరో మూడు నెలల్లో డిగ్రీ విద్యార్థినుల కోసం హాస్టల్‌ను అందుబాటులోకి తెస్తామన్నారు. ఇప్పటికే బస్సు సదుపాయం కూడా అందుబాటులోకి తెచ్చామని, న్యాక్ కమిటీ ఎలాంటి సూచనలు చేసినా వాటిని అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కళాశాలకు మంచి గ్రేడ్ కేటాయించి అధిక నిధుల మంజూరుకు సహకరించాలని కోరారు. కళాశాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఎలాంటి సహకారం కావాలన్నా అందిస్తామని హామీ ఇచ్చారు.

Telangana Today

# NAAC team inspects GDC

STATE BUREAU
Mancherial

A three-member team belonging to National Assessment and Accreditation Council (NAAC) inspected Government Degree College in Mancherial on Wednesday. The members Ashok Bhatiya, Chopra and Meenakshi Sundar visited the college and examined various branches and found out about academic performance of the institution. They later interacted with alumni of the college at a programme held on the premises of the institution. They were felicitated by MLA Diwakar Rao and alumni of the college.



*NAAC team members being felicitated at Government Degree College in Mancherial on Wednesday.*

Diwakar, one of the alumni of the college, said that the college was producing talented students. He requested the team to provide a better grade to the college and said that he was striving hard to improve the infrastructure of the institute. He requested former students of the college to extend their cooperation to develop it on many fronts. Former students of college Gunda Sudhakar, KV Prathap, S Venkatesh, K Hareesh, and faculty members of the institution were present.

# డిగ్రీ కళాశాలను సందర్శించిన న్యాక్ బృందం




చైర్మన్ అశోక్‌బోయటేను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

మంచిర్యాలఅర్బన్: మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్(న్యాక్) బృందం సందర్శించింది. రెండ్రోజుల పర్యటనలో భాగంగా మొదటి రోజు బుధవారం న్యాక్ చైర్మన్ డాక్టర్ అశోక్ బోయటే, కో-ఆరినేటర్ డాక్టర్ రిచా చోప్రా, సభ్యుడు మీనాక్షి సుందరరాజన్ బృందానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.చక్రపాణి, అధ్యాపకులు స్వాగతం పలికారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం బృందం సభ్యులు కళాశాలను సందర్శించారు. న్యాక్ బృందం వెంట విద్యాశాఖ సంయుక్త సంచాలకుడు డాక్టర్ డీఎస్ఆర్ రాజేందర్ సింగ్ ఉన్నారు. గత ఐదేళ్ల కళాశాల నివేదికను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బృందానికి వివరించారు. కళాశాలలోని జిమ్, డిజిటల్ లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్ పరిశీలించారు. కళాశాల పూర్వ, ప్రస్తుత విద్యార్థుల సమావేశంలో పూర్వ విద్యార్థుల సంఘం గౌరవ అధ్యక్షుడు ఎమ్మెల్యే దివాకర్‌రావు కళాశాల ప్రాముఖ్యతను వివరించారు. న్యాక్ బృంద సభ్యులను ససన్మానించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పూర్వ విద్యార్థిసంఘం అధ్యక్షుడు కేవీ ప్రతాప్, సభ్యుడు జీపీవీ శేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# తెలంగాణ డిగ్రీ కాలేజీలు అద్భుతం

■ మంచిర్యాల డిగ్రీ కళాశాల సందర్శనలో న్యాక్ బృందం

మంచిర్యాల, సెప్టెంబర్ 21(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అద్భుతమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నదని న్యాక్ బృందం ప్రశంసించింది. దోస్త్ (డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ), ఈ ఆఫీస్(పేపర్ లెస్ ఆఫీస్) దేశంలో మరే రాష్ట్రంలోనూ అమలు చేయడం లేదని స్పష్టం చేసింది. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని డిగ్రీ కాళాశాలలో న్యాక్ బృందం పర్యటించింది. రెండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పన, చేపట్టిన అభివృద్ధి పనులు, తరగతుల నిర్వహణ, సాధించిన ఫలితాలు తదితర అంశాలను పరిశీలించింది. ఈ సందర్భంగా కళాశాల విద్యలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన ఐదేళ్లలో చేపట్టిన కార్యక్రమాలపై కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేందర్‌సింగ్, ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. చక్రపాణి ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. దోస్త్ వెబ్‌సైట్, ఈ ఆఫీస్, కేమ్స్ (కాలేజ్ అడ్మినిస్ట్రేషన్ అండ్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్), ప్రతి డిగ్రీ కళాశాలలో తెలంగాణ స్కిల్ అండ్ నాలేడ్జ్ సెంటర్ (టాస్క్) ఏర్పాటు, క్యాంపస్ ఇంటర్వ్యూలు, 56 సబ్జెక్టుల కాంబినేషన్‌లో డిగ్రీ కోర్సుల నిర్వహణ బాగుందని బృందం ప్రశంసించింది. పిల్లలకు నచ్చిన సబ్జెక్టు ఎంచుకునే అవకాశం కల్పించడంతో పాటు ఆన్‌లైన్ బోధనపై హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో రెండున్నర లక్షల అడ్మిషన్లు రావడం మాములు విషయం కాదన్నారు. అనంతరం కళాశాలలో అన్ని డిపార్ట్‌మెంట్లు, లైబ్రరీ, ల్యాబ్‌లు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ కేంద్రాలను పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

## గ్రామీణ వాతావరణంలో నాణ్యమైన విద్య..

గ్రామీణ వాతావరణంలో డిగ్రీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నారని న్యాక్ చైర్మన్ డాక్టర్ అశోక్ బోయటే అన్నారు. ఇక్కడ విద్యార్థులకు కళాశాలకు మధ్య ఒక అనుబంధం ఏర్పడిందన్నారు. కళాశాల అభివృద్ధికి పూర్వవిద్యార్థులు చేస్తున్న కృషిని అభినందించారు. బోధనా సిబ్బంది సంఖ్యను కొంత పెంచుకోవాలని సూచించారు. వెనుకబడిన ఆదివాసీ ప్రాంతం అని చాలా మంది తనతో చెప్పారని, కానీ మన దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా ఒక ఆదివాసీ అని గుర్తించాలన్నారు. నేర్చుకోవాలన్న తపన ఉంటే గ్రామీణ ప్రాంతంలో ఉన్నా అద్భుతాలు చేయవచ్చన్నారు. కళాశాలలకు మంచి గ్రేడ్ తీసుకురావడానికి తమవంతు సహకారం కచ్చితంగా ఉంటుందని హామీ ఇచ్చారు. మెంబర్ కో ఆర్డినేటర్లు డాక్టర్ రిచా చోప్రా, డాక్టర్ మీనాక్షి సుందర్‌రాజన్ మాట్లాడుతూ.. మంచి గ్రేడ్ రావడం అనేది తమ చేతుల్లో 30 శాతం మాత్రమే ఉందన్నారు. కళాశాల మాకు పంపిన ఎస్ఎస్ఆర్ రిపోర్టులోని విషయాలు సరిగా ఉన్నాయా.. లేదా..? అని చూసి నివేదించడమే తమ పని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం కంటే గొప్ప గ్రేడ్ మరొకటి ఉండదన్నారు. జీవితంలో ఎలాంటి కష్టాలు వచ్చినా ఎదుర్కొనేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకొని జీవితంలో స్థిరపడే విజ్ఞానాన్ని కాలేజీలోనే అందించాలని సూచించారు. కాలేజీ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కేవీ ప్రతాప్, జీవీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గురువారంతో న్యాక్ బృందం పర్యటన ముగుస్తుందని ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.చక్రపాణి తెలిపారు.

## ఎడ్యుకేషన్ హబ్‌గా మంచిర్యాల : ఎమ్మెల్యే దివాకర్‌రావు

ఉమ్మడి ఆదిలాబాద్‌లో మంచిర్యాల జిల్లా ఎడ్యుకేషన్ హబ్‌గా ఎదుగుతుందని ఎమ్మెల్యే దివాకర్‌రావు అన్నారు. కళాశాలలో న్యాక్ బృందంతో జరిగిన పూర్వ విద్యార్థుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పెద్దపల్లి, రామగుండం, ఆసిఫాబాద్ జిల్లాల నుంచి వచ్చి ఎందరో విద్యార్థులు ఈ కళాశాలలో చదువుకుంటున్నారన్నారు. న్యాక్ బృందం సూచనల మేరకు మరో మూడు నెలల్లో డిగ్రీ విద్యార్థినుల కోసం హాస్టల్‌ను అందుబాటులోకి తెస్తామన్నారు. ఇప్పటికే బస్సు సదుపాయం కూడా అందుబాటులోకి తెచ్చామని, న్యాక్ కమిటీ ఎలాంటి సూచనలు చేసినా వాటిని అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కళాశాలకు మంచి గ్రేడ్ కేటాయించి అధిక నిధుల మంజూరుకు సహకరించాలని కోరారు. కళాశాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏ సహకారమైనా అందిస్తామని హామీ ఇచ్చారు.